సాక్షి
బాపట్ల

గురువారం । 11 । ఏప్రిల్ । 2024



పిడుగురాళ్లలో జరిగిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి అంబటి, అనిల్, ఎమ్మెల్యేలు, రీజనల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తదితరులు





బాపట్ల జిల్లా సంతమాగులూరు వద్ద బస్సు యాత్రకు హాజరైన జనసందోహంలో ఓ భాగం. ఇన్‌సెట్‌లో ఫ్యాన్ గుర్తును చూపుతున్న వైఎస్ జగన్

పల్నాట జైత్రయాత్ర

జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పల్నాటి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండను లెక్క చేయకుండా అభిమాన నేత చూసేందుకు రోడ్లపైకి వచ్చారు. గంటల తరబడి నిరీక్షించారు. జననేతపై పూల వర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు. మనవడిని చూసి అవ్వలు తాతలు..అన్నను చూసి చెల్లెమ్మలు మురిసిపోయారు. తమ నేతను చూసి, అయ్యా నువ్వే మళ్లీ సీఎం కావాలయ్యా అంటూ దీవెనలు అందించారు. కొందరు మహిళలు బస్సు ముందు గుమ్మడికాయతో దిష్టి తీశారు. దారి పొడవునా యువకులు పెద్ద జెండాలు పట్టుకుని జై జగన్ అంటూ మోటారు బైకులపై ముందుండి నడిపించారు. పెత్తందారులపై పోరుకు సిద్ధమా అన్న జగన్ మాటలకు మేమంతా సిద్ధం అంటూ లక్షలాది మంది గొంతు కలిపారు. బుధవారం పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి బయలుదేరి బస్సు యాత్ర పిడుగురాళ్ల వరకు అక్కడ నుంచి ధూళిపాళ్ల వరకు దిగ్విజయంగా కొనసాగింది.

- పిడుగురాళ్లలో సీఎం వైఎస్ జగన్ బహిరంగ సభ
- భారీగా తరలివచ్చిన జనసందోహం
- మండుటెండను లెక్క చేయని ప్రజలు
- ముఖ్యమంత్రి ప్రసంగానికి విశేష స్పందన
- గంటావారిపాలెం నుంచి మొదలైన యాత్ర
- యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- బస్సుయాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకం





అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్, బస్సుపై అనిల్‌కుమార్ యాదవ్, అంబటి



మామను చూడు... చిన్నారిని పైకెత్తుకున్న ఓ తండ్రి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను తన సెల్‌ఫోన్‌తో ఫొటో తీస్తున్న చిన్నారి

జిల్లాలో అభ్యర్థులు





ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నరసరావుపేట పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్న అభ్యర్థులను సభకు పరిచయం చేశారు. పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, సత్తెనపల్లి, మాచర్ల, నరసరావుపేట, గురజాల, వినుకొండ, పెదకూరపాడు, చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థులు అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు, కావటి శివనాగమనోహర్ నాయుడు

సాక్షి,నరసరావుపేట: నిప్పులు చెరుగుతున్న సూర్యుడిని లెక్కచేయకుండా తమ గుండెల్లో కొలువైన అభిమాన నేతను చూసేందుకు పల్నాడు ప్రజలు పోటెత్తారు. వీరి అభిమానం ముందు భానుడి ప్రతాపం చిన్నబోయింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా బుధవారం పిడుగురాళ్లలో నిర్వహించిన బహిరంగసభకు పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు. తమ అభిమాన నేతను చూడగానే వారిలో అభిమానం ఉప్పొంగింది. జననేత నోటి నుంచి వచ్చిన ప్రతిమాటకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ర్యాంప్‌పై సీఎం నడుస్తున్న సమయంలో అభిమానుల ఆనందం అంతాఇంత కాదు. పల్నాడు జిల్లాలో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను పరిచయం చేసి వారిని ఆశీర్వదించమని, గెలిపించమని పల్నాడు ప్రజలను కోరారు.

పార్టీలో చేరికలు

మేమంతా సిద్ధం బస్సు యాత్ర 12వ రోజుకు చేరింది. రాత్రి బస కేంద్రం గంటావారిపాలెం నుంచి బుధవారం ఉదయం 10.15గంటలకు యాత్ర మొదలైంది. అంతకుముందు వైఎస్సార్ సీపీలోకి మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రమేష్‌రెడ్డి, పాముల రాజేశ్వరిదేవి, జనసేన పార్టీ విజయవాడ వెస్ట్ ఇన్‌చార్జిగా పనిచేసిన పోతిన మహేష్‌లను సీఎం వైఎస్ జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు వచ్చిన ముఖ్యనేతలను పార్టీలోకి చేర్చుకున్నారు. బస కేంద్రం ఎదుట వేచి ఉన్న పలువురితో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపారు. అక్కడి వేచి ఉన్న వందలాది మంది అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. కామేపల్లి మీదుగా సంతమాగులూరు అడ్డరోడ్డు వద్దకు యాత్ర చేరుకుంది. అక్కడ అప్పటికే వేచి ఉన్న వేలాది మందిని బస్సు టాప్‌పైకి ఎక్కి అభివాదం చేశాడు. చెప్పులు తెగి కాళ్లు కాలిపోతున్నా పరుగులు పెడుతున్న వెంకాయమ్మను ఆత్మీయంగా పలకరించారు. ఆ తర్వాత వెంకాయమ్మ సంబరపడిపోయింది.



నిలువెత్తు అభిమానం.. వైఎస్ జగన్‌కు గజమాలతో స్వాగతం

గుమ్మడికాయలతో దిష్టి తీసి...

బస్సుయాత్ర రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు చేరుకోగానే నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గ నేతలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మేమంతా సిద్ధం పేరుతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఇది చూసి ప్రతిపక్షాలకు కళ్లతో దిష్టి తగిలి ఉంటుందని, తమనేతకు అంతా మంచే జరగాలన్న ఉద్దేశంతో రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు అక్కచెల్లెమ్మలు గుమ్మడికాయలతో దిష్టి తీశారు. తరువాత భారీ గజమాలతో జననేతకు స్వాగతం పలికారు. మళ్లీ మీ ప్రభుత్వమే రావాలంటూ నినాదాలు చేశారు. యాదవ సామాజికవర్గానికి చెందిన రమేష్ బహూకరించిన గొర్రె పిల్లలను ఎత్తుకొని, గొంగలి వేసుకొని వైఎస్ జగన్ మురిసిపోయారు. తరువాత సుబ్బయ్యపాలెం శివారులో తన కోసం వేచి ఉన్న మిర్చి కోత కూలీలతో మాట కలిపారు.

పింఛన్‌దారుల సంఘీభావం

బస్సు యాత్ర రొంపిచర్ల నుంచి సంతగుడిపాడుకి చేరుకుంది. అక్కడ తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాటామంతీ కలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రశ్నించగా, ఏ వివక్ష లేకుండా మీ పాలనలో హాయిగా బతుకుతున్నామని మహిళలు జగనన్నకు సమాధానమిచ్చారు. అక్కడి నుంచి మర్రిచెట్టుపాలెంకు యాత్ర చేరుకోగానే వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులు వైఎస్ జగన్‌ను కలిసి యాత్రకు సంఘీభావం తెలిపారు. మీ పాలనలో నెల నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే రూ.3 వేల నగదు అందజేస్తున్నారని తెలిపారు. అక్కడి నుంచి నకరికల్లు అడ్డరోడ్డు, చల్లగుండ్ల మీదుగా నకరికల్లుకు చేరుకుంది. యాత్రకు అడుగడుగునా అపూర్వ స్పందన వస్తుండటంతో అనుకున్న షెడ్యూల్ కన్నా సుమారు మూడు గంటలు ఆలస్యం అయినా ప్రతి పల్లె వద్ద మహిళలు, వృద్ధులు ఎండను లెక్కచేయకుండా వేచి ఉన్న దృశ్యాలు కనిపించాయి. యాత్ర శ్రీరాంపురం తండా, త్రిపురాపురం, శ్రీనివాసనగర్, పెద నెమలిపురిల మీదుగా మధ్యాహ్నం భోజన విరామం కోసం దేవరంపాడు వద్ద ఏర్పాటుచేసిన బస వద్దకు సాయంత్రం 4.20గంటలకు చేరుకున్నారు. కొంత విరామం తరువాత సీఎం వైఎస్ జగన్ పిడుగురాళ్ల చేరుకున్నారు.

మా వెంట అభిమానించే జనం ఉన్నారు

పిడుగురాళ్ల రూరల్/పిడుగురాళ్ల టౌన్: టీడీపీ నాయకులు మా దగ్గర డబ్బు ఉంది.. మీ దగ్గర ఏముందని అంటున్నారు..నేను చెబుతున్నా..మమ్మల్ని ఆదరించే కార్యకర్తలు, అభిమానించే జనం ఉన్నారని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పిడుగురాళ్లలో బుధవారం జరిగిన మేమంతా సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. గురజాల నియోజకవర్గంలో రూ.1964 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.

ధూళిపాళ్ల వద్ద రాత్రి బస..

మేమంతా సిద్ధం బహిరంగ సభ అనంతరం సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర ప్రారంభించి కొండమోడు జంక్షన్, కోటనెమలిపురి, అనుపాలెం మీదుగా యాత్ర సాగింది. తనకోసం వేచి ఉన్న అభిమానులకు అభివాదం చేస్తూ యాత్ర ముందుకు సాగింది. అక్కడి నుంచి బెల్లంకొండ, రాజుపాలెం మీదుగా రెడ్డిగూడెం చేరగా అక్కడ వేచి ఉన్న మహిళలు, అభిమానులు బస్స ముందుకు వచ్చి కాసేపు ఆగాలని పట్టుబట్టారు. దీంతో బస్సు టాప్ పైకి వెళ్లి అందరికి అభివాదం చేసి ముందుకు సాగారు. ధూళిపాళ్ల శివారులో ఏర్పాటు చేసిన రాత్రి బస కేంద్రం వద్దకు రాత్రి 9.10 గంటలకు చేరుకోవడంతో మేమంతా సిద్ధం సభ 12 రోజు యాత్ర విజయవంతంగా ముగిసింది.

సమస్యలు వింటూ.. భరోసా నిస్తూ

తనకు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని అక్కున చేర్చుకొని వారి బాధలను వైఎస్ జగన్ తెలుసుకున్నారు. వారికి భరోసా కల్పించి, సహాయానికి తక్షణ ఆదేశాలు జారీచేశారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న సంతమాగలూరు మండలం కొమ్మాలపాడుకు చెందిన షేక్ హుస్సేన్ బాషాకు ఆరోగ్యశ్రీ ద్వారా తగిన చికిత్స అందేలా చూడాలని అధికారులకు సూచించారు. శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన మొగలి సరస్వతికి చికిత్సకు భరోసానిచ్చారు. నూజెండ్ల మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన నామేపల్లి ఆదిత్య, శావల్యాపురం మండలం వయ్యకల్లు గ్రామానికి చెందిన శాఖమూరి విజయలక్ష్మిలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ సమస్యను వివరించగా పరిష్కారిస్తామని భరోసా ఇచ్చారు.



అన్నా ఒక్క ఫొటో... సెల్‌ఫోన్‌లో ఫొటో తీస్తున్న జనం



ఆనందం... జగనన్నను చూసేందుకు వచ్చిన మహిళలు



అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పక్కన అనిల్, గోపిరెడ్డి



నారా దిష్టిపోవాలి... జగనన్నకు దిష్టి తీస్తున్న మహిళలు

క్లుప్తంగా

జగనన్నకు పట్టం కడదాం

ఎంపీ నందిగం సురేష్



అమృతలూరు(వేమూరు): రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి సుపరిపాలనకు పట్టం కడదామని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. అమృతలూరులో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని చెప్పారు. అమృతలూరులో ప్రతి ఇంటి వద్ద నీరాజనం పలికడంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలు వల్ల ప్రతి మహిళల ముఖాల్లో నవ్వు కనబడుతుందన్నారు. మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, జెడ్పీటీసీ సభ్యురలు మూల్పూరు లావణ్య, గ్రామ సర్పంచి దేవరకొండ రాము, కోఆప్షన్ మెంబరు అరమళ్ల మాణిక్యం, పార్టీ మండల అధ్యక్షుడు యలవర్తి సురేష్, షేక్ ఇమామ్ హుస్సేన్, బోట్లు మోషే, మోదుకూరు హరిబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు విష్ణుమొలకల వెంకటేశ్వరావు, కొండ శివప్రసాద్ రెడ్డి, అంబటి రామ్మోహనరావు, పార్టీ నాయకులు బర్మా ప్రవీణ్, ఎం.దానియేలు, పి.సురేష్, ఎ.వెంకయ్య, ఎం.కోటేశ్వరావు, ఎస్.బసవశ్వేరరావు, కె.భాస్కర్, కె.రాంబాబు, కె.ప్రభాకరావు, రవీంద్ర పాల్గొన్నారు.

టీడీపీ గుండెల్లో వణుకు

పానెం చిన హనిమిరెడ్డి ఫోన్ స్విచ్చాఫ్ అంటూ అసత్య ప్రచారం

అద్దంకి: వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డిని ప్రకటించిన దగ్గర నుంచి టీడీపీ గుండెల్లో వణుకు మొదలైంది. తమ అనుకూల ఎల్లో మీడియాతో తరచూ ఆయన ఫోన్ స్విచ్చాఫ్ చేసుకున్నాడంటూ అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నారు. బుధవారం కూడా ఇలాంటి వార్త ప్రచారం చేయడంపై ఆయన స్పందించారు. తానేమీ ఫోన్ స్విచ్చాఫ్ చేసుకోలేదని, వారు వార్త ప్రసారం చేసిన రోజున ఎంతో మంది ఆన్సర్ చేశానని 'సాక్షి'తో చెప్పారు. ఇలా అసత్య ప్రచారం చేసి వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. ఇది ప్రత్యర్థి కుట్ర రాజకీయమని ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అద్దంకిలో తాను ఎమ్మెల్యేగా గెలుపొంది అసెంబ్లీకి వెళ్తానని ధీమా వ్యక్తం చేశారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నియోజకవర్గ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు జిల్లాలో మొత్తం 18 ఎఫ్ఎస్‌టీ బృందాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరు అతిక్రమించకుండా పరిరక్షించేందుకు 18 ఎఫ్ఎస్‌టి బృందాలు 24/7 విధులు నిర్వహించే విధంగా మొత్తం 216 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సి–విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందించి నిర్దిష్ట సమయంలోపు ఎఫ్ఎస్‌టీ బృందాలు సమస్యాత్మక ప్రదేశానికి చేరుకుని ఆ సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్షన్ సెల్ సీఐ కె.శ్రీనివాస రెడ్డి, సిహెచ్.సింగయ్య పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తే..

సెబ్ డెప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

బాపట్లటౌన్: అక్రమ మద్యం తరలించే వ్యక్తులపై నిఘా ఉంటుందని సెబ్ డెప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధిచి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం సెబ్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తొలుత బాపట్ల సెబ్ స్టేషన్ పరిధిలోని స్టువర్టుపురం, వెదుళ్లపల్లి, చినబేతపూడి గ్రామాల్లో నాటుసారాయి కాయకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి, సదరు ప్రదేశాల్లో చేసిన దాడుల గురించి సమీక్షించారు. సమావేశంలో జిల్లా స్పెషల్ బ్యూరో అధికారి సిహెచ్.వి.మహేష్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ గోవిందనాయక్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ప్రభాకరరావు, సెబ్ సీఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈద్గాల వద్ద భద్రత కట్టుదిట్టం

నగరంపాలెం: రంజాన్ నమాజు జరిగే ప్రాంతాలైన ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ బుధవారం ఒక ప్రకటనలో పోలీస్ అధికారులను ఆదేశించారు. గుంటూరు నగర పరిధిలోని ఆంధ్ర ముస్లిం కళాశాల, ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రమేష్ ఆసుపత్రి వద్దనున్న ఈద్గాలు, మంగళగిరి, తెనాలి, ప్రత్తిపాడు, పొన్నూరు, మేడికొండూరు తదితర ముఖ్యమైన ప్రాంతాల్లోనూ భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

మేమంతా సిద్ధం యాత్రకు ఘన స్వాగతం



డ్యాన్స్ చేస్తున్న అభిమానులు

అద్దంకి/ అద్దంకి రూరల్/జె.పంగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజలు బుధవారం బ్రహ్మరథం పట్టారు. పుట్టావారిపాలెం(అడ్డరోడ్డు), కామేపల్లి, వెల్లలచెరువు గ్రామాల వద్ద ఎదురు చూశారు. మళ్లీ సీఎం కావాలంటూ నినాదాలు చేశారు. మహిళలు బస్సు ముందు గుమ్మడికాయతో దిష్టి తీశారు. మార్టూరు మండలం నాగరాజుపల్లికి చెందిన ఓ చిన్నారి జగన్ మావయ్య ఏడంటూ తమ తండ్రి చంకన కూర్చుని ఎదురు చూశాడు. ఏల్చూరుకి చెందిన ఒక బుడతడు మేమంతా సిద్ధం కేన్‌వాస్ బండిపైన జగన్‌మోహన్ రెడ్డి ప్రసంగం వింటూ చప్పట్లు కొట్టడం అందరినీ అబ్బురపరచింది. ఓ ముస్లిం వృద్ధుడు జై జగన్ అంటూ డ్యాన్స్‌లు చేశాడు. సంతమాగులూరు, అడ్డ రోడ్డు, ఏల్చూరు, కొమ్మాపాడు, పాతమాగులూరు, కామేపల్లి, వెల్లలచెరువు తదితర గ్రామాల నుంచి మహిళలు, కూలీలు, పెద్దలు చిన్నలు అభిమాన నేతలను చూసేందుకు రోడ్డుపై నుంచుని ఎదురు చూశారు. జెండాలతో స్వాగతం పలికారు.



జగన్ మావయ్య కోసం ఎదురు చూస్తున్న చిన్నారి

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

- ఎంపీలు నందిగం, మోపిదేవి
- నడింపల్లిలో 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

చెరుకుపల్లి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని ఎంపీలు మోపిదేవి వెంకట రమణారావు, నందిగం సురేష్ పేర్కొన్నారు. నడింపల్లి గ్రామానికి చెందిన 50 టీడీపీ కుటుంబాల సభ్యులు గ్రామ సర్పంచి యేమినేని సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీలు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌తో కలిసి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీకి రోజురోజుకు వస్తున్న ఆదరణను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు మెచ్చుకునేలా జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కారకాలే ప్రజలను ఆకర్షితులను చేస్తున్నాయని చెప్పారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి పార్టీ మరింత అఖండ మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పులి జగన్ మోహన్‌రావు, తాతా మిలట్రీ, యేమినేని సురేష్, యేమినేని రాజేష్, వెంకట గోపాల కృష్ణలతో పాటుపలువురు పార్టీలో చేరారు.

చెరుకుపల్లి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొన్నపల్లి, నడింపల్లి, గూడవల్లి గ్రామాల్లో రేపల్లె వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోపిదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తు భద్రత ఉంటుందన్నారు. డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మరివాడ పావని నాయకులు చెన్ను కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, మండల వైస్ ఎంపీపీ పైనం రంగారెడ్డి తురిమెళ్ల శ్రీధర్ పాల్గొన్నారు.



నడింపల్లిలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీలు నందిగం సురేష్, మోపిదేవి వెంకట రమణారావు, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గణేష్



పొన్నపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గణేష్



మృత్యుంజయపాలెంలో అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ ఎన్నికల ప్రచారం

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా

రేపల్లె రూరల్: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. రేపల్లె మండలంలో మృత్యుంజయపాలెం, చలపాటివారిపాలెం, వాకావారిపాలెం గ్రామాలలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు నిరంతరం అండగా నిలుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ప్రచారంలో గణేష్‌తో పాటు ఆయన సతీమణి కేశవతి, తనయుడు సృజన్ ప్రచారంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన జగన్‌కే సాధ్యం

ఎమ్మెల్యే కోన రఘుపతి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కోన రఘుపతి

పిట్టలవానిపాలెం: 'మీకు మంచి జరిగితేనే నాకు అండగా ఉండండి' అని ఎన్నికలకు వెళ్తున్న ఒకే ఒక్క నాయకుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి కోన రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని అల్లూరు, అలకాపురం, ఖాజీపాలెం, పోతనకట్టవారిపాలెం గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అల్లూరు శ్రీరాజ్యలక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రదక్షిణలు చేసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసి, నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళ్తున్నట్లు తెలిపారు. 14 ఏళ్ల పాలనలో ప్రజలకు ఏం చేశారని చెప్పి చంద్రబాబు ఓటడుగుతారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ప్రజారంజక పాలన అందించారని, ప్రజలంతా మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో దేశంలో 16వ స్థానంలో ఉండే విద్యారంగం ఇప్పుడు ఒకటో స్థానంలో నిలిచిందంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థం చేసుకోవాలని కోరారు. బాపట్ల ఎమ్మెల్యే తనను మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, బడుగు ప్రకాశరావు, మండే విజయ్‌కుమార్, కూసంపూడి దేవేంద్రరాజు, మంతెన గంగరాజు, గుమ్మడి సీతయ్య, వాలి శివారెడ్డి, ఎనుముల కోటేశ్వరరావు, మాధవి, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, కుంతం ప్రసన్నరాజు, చేబ్రోలు వీరయ్య, కోటిరెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, బొలగాని సుబ్బారావు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

24/7 అందుబాటులో ఎన్నికల కంట్రోలు రూమ్

జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా



ఎన్నికల కంట్రోల్ రూములను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా

బాపట్ల: ఎన్నికల కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు సమర్థంగా పని చేసేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఎంసీసీ, సీ–విజిల్ కంట్రోల్ రూమ్, మీడియా కోఆర్డినేషన్ మోనిటరింగ్ కమిటీ సెల్, సోషల్ మీడియా సెల్, వెబ్ క్యాస్టింగ్, ఎన్నికల గ్రీవెన్స్ సెల్ కంట్రోల్ రూమ్, 1950 హెల్ప్ లైన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలసి బుధవారం పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో సమావేశ మందిరం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు వినియోగించే వాహనాలకు ఏర్పాటు చేసిన జీపీఎస్ ట్రాకింగ్ పనితీరును తనిఖీ చేశారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లు, వెబ్ క్యాస్టింగ్ పనితీరుపై ఆరా తీశారు. సువిధ యాప్‌లో అనుమతుల కొరకు వచ్చిన దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు. కోడ్ ఉల్లంఘించే అంశాలపై కంట్రోల్ రూమ్ లోని నోడల్ అధికారులు నిశిత పరిశీలన చేయాలని ఆదేశించారు. ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రానున్న నేపథ్యంలో వ్యవసాయ కళాశాలలోని అతిథి గృహం, ఆర్ అండ్ బి అతిథి గృహాలను ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ కలిసి పరిశీలించారు.

ఈవీఎం, వీవీ ప్యాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తాం

బాపట్ల: ఈవీఎం, వీవీ పాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల సమక్షంలో ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల సెగ్మెంట్ కింద అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈవీఎం, వీవీ పాడ్స్ యంత్రాల కేటాయింపులు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఎన్నికల రోజున ఓటు వేయడానికి వచ్చే పౌరులు ఓటరు గుర్తింపు కార్డు తమ వెంట తెచ్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. ఓటర్ కార్డు లేకపోయినప్పటికీ ఓటు వేసే వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈసీఐ ధ్రువీకరించిన 12 రకాల గుర్తింపు కార్డులను అనుమతిస్తున్నట్లు వివరించారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద లావాదేవీలపై నివేదికలు ఇవ్వాలి

బాపట్ల: బ్యాంకుల నుంచి అనుమానాస్పద నగదు లావాదేవీలపై బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బ్యాంకు అధికారుల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. నామినేషన్ వేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఖాతా తెరవడానికి బ్యాంకు అధికారులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతాను వినియోగించాలనే నిబంధనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జిల్లాలోని 256 బ్యాంకు బ్రాంచ్‌ల లావాదేవీలపై నిఘా ఉందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు త్వరలోనే ప్రత్యేక శిక్షణలు ఇస్తామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, ఎల్.డి.ఎం.శివకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

సకుటుంబ సమేతంగా ఎన్నికల ప్రచారం

- వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి అశోక్‌బాబు బంధువర్గం
- ప్రతి ఇంటి తలుపు తడుతున్న వైనం
- మనసారా స్వాగతిస్తూ అభిమానం చాటుకుంటున్న ప్రజలు



రాట్నం వడుకుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు భార్య లక్ష్మి

భట్టిప్రోలు: సార్వత్రిక ఎన్నికలకు నెల రోజులు మాత్రమే గడువు ఉండటంతో వేమూరు నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం హోరెత్తిస్తున్నారు. అనుచరణంతో మాత్రమే కాకుండా సకుటుంబ సమేతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరకూటి అశోక్‌బాబు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అభ్యర్థులు ఇప్పటికే ప్రతి ఊరును చుట్టి వచ్చే పనిలో ఉన్నారు. మళ్లీ ప్రతి ఇంటికి సకుటుంబ సమేతంగా వెళుతూ స్థానికులను పేరు పేరునా ఆత్మీయంగా పలకరిస్తూ ఫుల్ జోష్‌తో ప్రజలకు దగ్గరవుతున్నారు. ఐదేళ్లల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని గణాంకాలతో సహా వివరిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. గడప గడపనూ తడుతూ ప్రజల మనసుల్ని చూరగొంటున్నారు. వారికి మద్దతుగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబుకు మద్దతుగా సతీమణి లక్ష్మి, కుమారులు గౌతమ్, శ్రీతేజస్ పోటా పోటీగా ప్రచారంలో కొత్తదనాన్ని నింపుతున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలను మూడు, నాలుగు భాగాలుగా పంచుకుంటూ బృందాలుగా, విడివిడిగా ప్రచారం చేస్తున్నారు. ఉదమం నుంచి మధ్యాహ్నం వరకు ఒక విడత, రాత్రి 9 గంటల వరకు మలి విడతగా ప్రచారం కొనసాగిస్తున్నారు.